

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

మంగళవారం 29, ఏప్రిల్ 2025 పేజీలు - 8


## ఉమ్మడి నల్గొండ జిల్లాలో...

# ప్రాజెక్టులు పూర్తిచేసి జిల్లాను సశ్యశ్యామలం చేస్తాం

### మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

ఉమ్మడి నల్గొండ జిల్లాలో చేపట్టిన అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం అయన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని బక్కతాయి కుంట వద్ద 20 కోట్ల 22 లక్షల రూపాయల అంచనాతో నిర్మించనున్న బక్కతాయకుంట లిఫ్ట్ ఇరిగేషన్‌కు, 6 కోట్ల 8 లక్షలు రూపాయలతో నిర్మించే పునుగోడు ఎత్తిపోతల పథకానికి, 19.95 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నర్సింగ్ బట్ల ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన చేశారు. అంతేకాక 36 కోట్ల రూపాయల వ్యయంతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్మించనున్న అదనపు బ్లాక్ కు శంకుస్థాపన చేశారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫోటో ప్రదర్శనను తిలకించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం నల్గొండ జిల్లాలో ఎలాంటి ఇరిగేషన్ పనులు చేపట్టలేదని తెలిపారు. ఎన్నో ఏళ్ల నుండి రైతులు ఎదురుచూస్తున్న డిండి లిఫ్ట్ ఇరిగేషన్‌కు ఎదుల ద్వారా నీరు అందించేందుకు తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 1800 కోట్ల రూపాయలను మంజూరు చేసి పనులు మొదలుపెట్టామన్నారు. అలాగే హైలెవెల్ కెనాల్‌కు 442 కోట్లు మంజూరు చేశామని,





పిల్లాయపల్లి కాలువ, శివన్నగూడెం నుండి నారాయణపూర్, చౌటుప్పల్ మీదుగా సాగునీరు అందించేందుకు లిఫ్ట్ ఇరిగేషన్ తప్పనిసరిగా మంజూరు చేస్తామని ప్రకటించారు. మూసిని పునరుద్ధరణ చేసి ఉమ్మడి నల్గొండ జిల్లా రైతులకు మేలు చేస్తామన్నారు. తమ హయాంలోనే ఎస్ఎల్బిసిని పూర్తిచేస్తామని తెలిపారు. దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్‌తో పాటు, మరో నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్లు పూర్తిచేస్తామని, అలాగే ఐటిపాముల లిఫ్ట్ పనులు కూడా వేగవంతం చేసి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నాగార్జునసాగర్ నియోజకవర్గానికి మిగతా 5లో

## రైతులకు శాశ్వత

# భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం

### – జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః ధరణిలో భూ సమస్యల పరిష్కారం కోసం ఎన్నో రోజులు ఎదురు చూడాల్సి వచ్చిందని, రైతుల సందేహాల నివృత్తికి రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి రోజున భూ భారతి చట్టాన్ని సిఎం రేవంత్‌రెడ్డి అమలు పర్చారని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్ తెలిపారు. సోమవారం పట్టణంలోని స్వర్ణవేదిక ఫంక్షన్ హాల్ నందు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ మాట్లాడుతూ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని వాటి నియమాలను కూడా తెలిపిందని ఈ వవిధానం ద్వారా సులువుగా భూ సమస్యల పరిష్కారం మార్గం చూసేలా భూభారతి చట్టం ఉందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే నాలుగు జిల్లాలలో పైలెట్ ప్రాజె క్టు కింద ఎంపిక చేసి భూభారతి చట్టాన్ని అమలు చేస్తూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుం దని తెలిపారు. భూ భారతి చట్టంపై రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడానికి ఈ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. భూములకు సూంబంధించిన ప్రతి సమస్యను భూ భారతి చట్టం ద్వారా పరిష్కరిం చుకోవచ్చని తెలిపారు. ప్రతి కమతానికి భూదార్ కార్డును కేటాయించి దీనిలో హద్దులతో కూడిన మ్యాప్ పొందుపరిచనున్నట్లు తెలిపారు. అలాగే భవతి చేసేటప్పుడు కుటుంబంలోని ప్రతి ఒక్కరికి నోటీసులు ఇచ్చి ఆ తరువాత రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. గతంలో జరిగిన ముటేషన్లపై అప్పీల్ చేసుకునేందుకు ధరణిలో అవకాశం లేదని కానీ భూ భారతిలో ముటేషన్‌పై అభ్యంతరాలు ఉంటే రెండు అంచెలుగా అప్పీల్ చేసుకునేందుకు అవకాశం కల్పించిందన్నారు. త్వరలో జిల్లాకు ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసుకుని పరిశీలించిన పిదప జిల్లాలో అన్ని గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు తీసుకుని అక్కడికక్కడే కొన్ని సమస్యలు పరిష్కారం చేసి మిగిలిన వాటిని భూభారత్ ద్వారా పరిష్కరించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకుంటారని తెలిపారు. భూభారతి చట్టంపై రెవిన్యూ అధికారులకు శిక్షణ ఇచ్చి పూర్తిగా అవగాహన కల్పించామన్నారు. ముందుగా ఆర్డీవో శ్రీనివాసులు భూభారతిలోని ఒక్కొక్క అంశాన్ని పవర్ పాయింట్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రైతులకు వివరించారు. సమావేశం పూర్తి అయిన తరువాత రైతులు తమ సమస్యలను తెలిపే నివృత్తి చేసుకున్నారు.కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రాధికఅరుణ్‌కుమార్, డిసిసిబి డైరక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, డిఏవో రాజే ందర్‌రెడ్డి, ఏడిఏ రవి, ఇంచార్జి తహసీల్దార్ నాగేందర్, ఎంపిడివో లావణ్యయ, పిఏసిఎస్ చైర్మన్లు శౌరెడ్డి, గోపాలరావు, నాగేందర్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కాల్పుల విరమణ శాంతి చర్చల పై

# జానారెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి చర్చ



హాలియా, మేజర్‌న్యూస్ : శాంతి చర్చల దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగా సోమ వారం ఉదయం కాంగ్రెస్ సీనియర్ నేత జానా రెడ్డి ఇంటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళ్లారు. ఆపరేషన్ కగార్, శాంతి చర్చలు, కాల్పుల విరమణ తదితర అంశాలపై జానారెడ్డితో సీఎం చర్చించనున్నారు. నిన్న (ఆదివారం) సీఎం రేవంత్‌తో శాంతి చర్చల కమిటీ తెలంగాణ నేతలు భేటీ అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కాల్పుల విరమణ, శాంతి చర్చల అంశంపై జానారెడ్డి సలహాలు తీసుకుంటామని సీఎం తెలిపారు. అందులో భాగంగానే ఈరోజు సీఎం రేవంత్ రెడ్డి జానారెడ్డి ఇంటికి వెళ్లారు. శాంతి చర్చలపై సీఎం రేవంత్, జానారెడ్డి, కేకే, వేం నరేందర్ రెడ్డి చర్చిస్తున్నారు. అలాగే కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్‌తో సీఎం ఫోన్లో మాట్లాడారు. గతంలో శాంతి చర్చల సమయంలో ఉమ్మడి ఏపీ పార్టీ ఇంచార్జీగా దిగ్విజయ్ సింగ్ ఉన్న విషయం తెలిసిందే. శాంతి చర్చలు, కాల్పుల విరమణకు సంబంధించి జానా రెడ్డికి మంచి అనుభవం ఉంది. గతంలో చర్చలు జరిగిన సమయంలో జానా రెడ్డి హెూంమంత్రిగా ఉన్నారు. చర్చల్లో జానారెడ్డి చాలా కీలకమైన పాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో ఈ అంశాలకు సంబంధించి కాంగ్రెస్ సీనియర్ నేత సలహాలు, సూచనలు తీసుకుం టామని శాంతి చర్చల కమిటీకి సీఎం తెలిపారు. ఇందులో భాగంగానే జానారెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి కలిసి ఈ అంశాలపై చర్చించే అవకాశం ఉంది. ఆపరేషన్ కగార్ పై సీఎం ఇంత త్వరగా స్పందించడంపై శాంతి చర్చల ప్రతినిధులు స్వాగతిస్తున్నారు. అలాగే నిన్న(ఆదివారం) బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కూడా ఈ అంశాలపై మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా స్పందించారు. శాంతి చర్చలు జరగాలని మావోయిస్టులు డిమాండ్ చేస్తున్నారని, శాంతి చర్చలు జరపాలని అంతేకాకుండా కాల్పుల విరమణను నిలిపివేయాలన్నారు. మిగతా 2లో

# పొలం ఎండిపోవడంతో రైతు ఆత్మహత్య



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధి లోని మేఘ్యా తండా చెందిన రైతు ఆంగోతు నాగేశ్వరరావు తండ్రి నాగు వయస్సు 38 సంవత్సరాలు తనకు ఉన్న రెండెకరాల 20 గుంటల భూమి వరి పంట సాగు వేసినాడు కాళేశ్వరం జలాలు వస్తాయని ఆశతో భూగర్భ జలాలు పెరిగి బోర్లు బావులు పోస్తాయని ఆశ తో వరి పొలం నాటు పెట్టినాడు, కాళేశ్వరం జలాలు రాకపోవడంతో పూర్తిగా వరి పొలం ఎండిపోవడంతో లక్ష రూపాయలు అప్పు తీసుకువచ్చి పెట్టుబడి పెట్టి నాడు. వరి పొలం పూర్తిస్థాయిలో ఎండిపోవడంతో మనస్థాపానికి గురైన రైతు ఆంగోతు నాగేశ్వరరావు కుటుంబ ఆర్థిక పరిస్థితులు మరియు పంట నష్టం తట్టు లేక తేదీ.21.04.2025 ఉదయం 7.30 గంటలకు తన ఇంట్లో ఉన్న పురుగుల మందులు తాగి కొంత సేపటికి తన తల్లికి చెప్పగా వెంటనే సూర్యాపేట ప్రభుత్వ హాస్పిటల్ తీసుకుని వెళ్ళగా అక్కడ చికిత్స పొందుతూ తేదీ 27.08.2025 రోజున రాత్రి పది గంటల సమయంలో మరణించినాడు మృతుడు ఆంగోతు నాగేశ్వరరావు భార్య లలిత పెన్ పహాడ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై కస్తాల గోపికృష్ణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినామని ఎస్సై తెలిపినారు మృతునికి ఇద్దరు మగ పిల్లలు మరి ఒక ఆడపిల్ల సంతానం ఉన్నారని ఆయన తెలిపినారు.

# కెసిఆర్ పగటి కలలు మానుకో

## సంగిశెట్టి క్రిస్టఫర్, టియుజేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



వలిగొండ, మేజర్‌న్యూస్ : వరంగల్లో నిర్వహించిన సభలో కెసిఆర్ పగటి కలలు కంటున్నాడని ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. ఉద్యమ నాయకుడిని అని చెప్పుకుంటున్న కేసీఆర్ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమ కారులను ఎక్కడ పంపావు అని ప్రశ్నించారు. రాష్ట్ర సాధనలో బలిదా నాలు త్యాగాలు లేనిదే నీవు ఒక్కడివే రాష్ట్రాన్ని సాధించావా చెప్పాలని క్రిస్టఫర్ డిమాండ్ చేశారు. కనీసం సభలో కూడా ఉద్యమకారుల పూసే ఎత్తని నీకు రాష్ట్రము గురించి మాట్లాడే అర్హత లేదని ఆయన అన్నారు. అమరుల ఉద్యమ కారుల ఉసిరి తగిలి పోయావని ఆయన అన్నారు. నేను ఇప్పటికీ టిఆర్ఎస్ కార్య కర్తనన్నారు. ఉద్యమకారులను పట్టించుకోనందునే తాను తటస్థంగా ఉన్నానని ఆయన అన్నారు. ఉద్యమకారుల గురించి ప్రకటన చేస్తే నాలాంటి నికార్సైన ఉద్యమకారులు మళ్లీ పని చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నీవు నీ పార్టీ పగటి కలలు మానుకొని ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# టీబీ రోగులకు పోషకాహార కిట్ల పంపిణీ



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః టీబీ వ్యాధిగ్రస్తుల్ల పోషకాహార లోపాన్ని నివారించేందుకు న్యూట్రిషియన్ కిట్లు సహాయ కారిగా ఉంటుందని వైద్యాధికారి డాక్టర్ యశ్వంత్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ప్రభుత్వం ద్వారా అందించిన 34 మంది వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషియన్ కిట్లను అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోషకాహార లోపం, పేదరికం, జీవన పరిస్థితుల వలన టీబీ వ్యాప్తి పెరిగి ప్రమాదకర స్థితిలో మరణాలు సంభవిస్తాయన్నారు. టీబీ క్యాంప్ నిర్వహణ ద్వారా మండల వ్యాప్తంగా టీబీ రోగులను గుర్తించే అవకాశం ఉన్నదని కావున ప్రజలు గ్రామాల్లో నిర్వహించే టటువంటి క్యాంపులను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి పద్మ, పిహెచ్ఎన్ నూర్జహాన్ భేగం, సూపర్‌వైజర్ పద్మ, ఇందిరాల రామకృష్ణ, శ్రీనివాస్, రమేష్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోతుకుంట ఐకేపీ కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని

# రైతన్నల ధర్నా

## ధర్నాకు మద్దత్తుగా పాల్గొన్న సిపిఎం



లోతుకుంట ఐకెపి కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతుల ఇబ్బందులను పరిష్కారం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు సోమవారం లోతుకుంటకు చెందిన రైతులు నిల్వ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ వలిగొండ భువనగిరి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు ఈ ధర్నా కార్యక్రమంలో రైతులకు మద్దతుగా పాల్గొన్న సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ గత 15 రోజుల క్రితం ప్రారంభం చేసిన ఐకెపి కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించకపోవడం వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అకాల వర్షం వల్ల రైతన్నలు నష్టపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని ప్రభుత్వం వెంటనే కొనుగోలను ప్రారంభించి రైతుల సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు మండల వ్యాప్తంగా హమాలీల కొరతతో కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు ఏర్పడుతున్నాయని వెంటనే హమాలీల కొరతను నివారించాలని లారీల కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు కలుకూరి రామచందర్, వలిగొండ పట్టణ నాయకులు కొండూరు సత్తయ్య,రైతులు రాచకొండ కిష్టయ్య, శీల పాండు, తోటకూరి ఇస్తారి,రాచకొండ సత్తయ్య, సంకబుడ్డి శ్రీను, సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద సంఘటనల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నందున ప్రజలు అగ్ని ప్రమాద సంఘటనల పట్ల జాగ్రత్తలు పాటించాలని సామాజిక కార్యకర్త యారవ సురేష్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో గాలి,ధుమ్ము అధికంగా వచ్చే ప్రమాదం ఉందని, ఇండ్లు, ఖాళీ స్థలాల మధ్యలో చెత్తపోసి మంట పెడితే చుట్టపక్కల గడ్డివాములు ఉంటే పెనుప్రమాదం జరిగే అవకాశం ఉంటుందన్నారు. పట్టణ ప్రజలు అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు.

# జానారెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి చర్చ

*(మొదటిపేజీ తరువాయి)*

ఈ అంశానికి సంబంధించి పార్టీ అధ్యక్షుడిగా, ప్రతిపక్ష నేతగా కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తానని ప్రకటించారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి కూడా మావోయిస్టుల సమస్యను శాంతిభద్రతల అంశంగా పరిగణించడం లేదని, ఇదొక సామాజిక అంశంగా పరిగణిస్తున్నామని తెలిపారు. మావోయిస్టులు డిమాండ్ చేస్తున్న శాంతి చర్చలు, కాల్పుల విరమణపై తెలంగాణ ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకున్నట్లైతే మిగిన రాష్ట్ర ప్రభుత్వాలపై కూడా దీని ప్రభావం పడనుంది. మిగిలిన రాష్ట్ర ప్రభుత్వాలు కూడా త్వరితగితిన స్పందిస్తే శాంతి చర్చల అంశం తెరమీదకు రానుంది. కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి పెరిగే అవకాశం ఉండటంతో శాంతి చర్చలు జరిగే అవకాశం ఉంది.

# వైభవంగా జరిగిన శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానంద కరంగా శ్రీవారినీ దర్శించుకున్నారుస్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలన

## - మండల ప్రత్యేక అధికారి జినుకుల శ్యాంసుందర్



భువనగిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు భువనగిరి మండల ప్రత్యేక అధికారి జినుకుల శ్యాం సుందర్ మండల పైలట్ గ్రామమైన బండ సోమవారం గ్రామానికి సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించారు. సోమవారం ఇందిరమ్మ ఇండ్లు భాగంగా గ్రామానికి కలెక్టర్ ఉతర్వుల మేరకు 115 ఇండ్లు మంజూరు కాగా ఇందులో 68 లబ్ధిదారుడు ముగ్గు పోసుకొని నిర్మాణం పనులు తెలిపారు. లబ్ధిదారులకు మొదటి విడతగా 21 మందికి బిస్మెంట్ పూర్తి కాగ. ఇందులో 16 మంది లబ్బిదారులకు 1,00,000 (అక్షరాల ఒక లక్ష రూపాయులు) అందజేస్తున్నట్లు తెలిపారు. మిగిలిన లబ్ధిదారులకు కూడా ఈ వారంలో) వారి ఖాతాలో ఎస్సీ వారి ఖాతాలో జామ చేయడం జరిగిందన్నారు. ఇల్లు మంజూరైన లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేసినట్లు ఈ కార్యక్రమంలో గ్రామ పంచయితి కార్యదర్శి, బి.మంజుల ఇందిరమ్మ కమిటి సభ్యులు నానం కృష్ణ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పదంగా వ్యక్తి మృతి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కల్వలపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం అనుమానాస్పదంగా వ్యక్తి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానిక ఎస్సై ఇరుగు రవి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కంభంపాటి లక్ష్మమ్మకు ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండలం కరటంపాడు గ్రామానికి చెందిన పత్తిపాటి హజరత్(40)తో 18 సంవత్సరాల క్రితం వివాహం అయింది. అతను వివాహం అయినప్పటి నుండి కల్వలపల్లి గ్రామంలోనే తాపీ మేస్త్రి పని చేసుకుంటూ గ్రామంలోనే నివాసం ఉంటున్నారు. వీరికి ముగ్గురు పిల్లలు సంతానం. పత్తిపాటి హజరత్ ఎవరికి చెప్పకుండా శనివారం ఇంటి నుండి వెళ్ళిపోయి తిరిగి రాలేదనీ ఆదివారం సాయంత్రం కల్వలపల్లి గ్రామ శివారులోని ముత్యాలమ్మ గుడి సమీపంలో శవమై కనిపించారని తెలిపారు. మృతిని తల్లి ఈరమ్మ పిర్యాదు మేరకు, అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# మే-20న జరిగే దేశ వ్యాపిత సమ్మెను జయప్రదం చేయండి

**- లేబర్ కోడ్ ను వెంటనే రద్దు చేయాలి**

**- 44 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలి**

**- ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షుడు బోలగాని సత్యనారాయణ**




భువనగిరి, మేజర్‌న్యూస్ : కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల పట్ల అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బోలగాని సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికులను కట్టు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలు అన్నింటిని ప్రైవేటు రంగ,సంస్థలు చేస్తూ, కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని, కార్మికులు ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల మెప్పు కోసమే కార్మిక చట్టాలను కుదించాలని కుట్ర చేస్తుందని అయన ఆరోపించారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను మానుకోవాలని లేని పక్షంలో దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు,ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇమ్రాన్, సహాయ కార్యదర్శులు కూరేళ్ల మచ్చగిరి, గనబోయిన వెంకటేష్, గోపగాని రాజు, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, పల్లె శ్రీనివాస్, పుట్ట రమేష్, కౌన్సిల్ సభ్యులు చొప్పరి సత్తయ్య, దుబ్బాక సంజీవ, దాసరి లక్ష్మయ్య, పాపగళ్ల శంకరయ్య, ముదిగొండ బస్వయ్య, గౌరవంతల శ్రీనివాస్, పురుగుల రవి, ఎస్.కే మన్సూర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పై పోరాడేది ఎర్రజెండానే

**- గత బిఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించాయి**

**- పాలకుల హామీలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి**

**- సిపిఎం మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్**



భువనగిరి, మేజర్‌న్యూస్ : నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేసేది ప్రజలను పోరాటాలలో పాల్గొనేలా చైతన్యం చేసేది ఒక్క ఎర్రజెండా తప్ప ఇతర పార్టీలు కాదని సిపిఎం మాజీ ఎమ్మెల్సీ, మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు అన్నారు. సోమవారం భువనగిరి సుందరయ్య భవనం నుండి వందలాది మందితో ప్రారంభమైన ప్రజా సమస్యల పాదయాత్ర జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన జరిగిన మహాధర్నా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గతంలో పరిపాలించిన బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో రాష్ట్ర ప్రజలకు అనేక హామీలు ఇచ్చి, ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేయక ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన పరిస్థితి అందరు గమనించారు. అదేవిధంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు రావాల్సిన వాటాలను నిర్లక్ష్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామీణ స్థాయి పేద ప్రజలకు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని, ఆరోపించారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ సంస్థలకు ధారాధత్వం చేయడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారని,దేశ రక్షణ రంగాన్ని కూడా ప్రైవేట్ పరం చేయాలనే కుట్ర బిజెపి చేస్తుందని, పహల్గామాలో జరిగిన దాడి కేంద్ర ప్రభుత్వ రక్షణ విభాగానికి సంబంధించిన నిర్లక్ష్యం తప్ప మరొకటి కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర గడుస్తున్న ఇచ్చిన హామీలను మర్చిపోయి పరిపాలనను కొనసాగిస్తున్నారు.తప్ప ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒకటి రెండు తప్ప మిగతా అమలు చేయడంలో విఫలమయ్యారని ధ్వజమెత్తారు. గ్రామాలలో అనేకమంది అర్హులు ఇందిరమ్మ ఇళ్లకు, రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకున్న ఇప్పటివరకు మంజూరు చేసి ఇచ్చిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ జిల్లా రైతాంగానికి సాగునీరు అందించే చిన్న నీటి ప్రాజెక్టులకు బస్వాపూర్ రిజర్వాయర్, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి, బునాదిగాని, గంధమల్ల, శివన్నగూడెం, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి పూర్తి చేయడం ద్వారా సాగునీరు అందుతుందని. ప్రజలకు మెరుగైన వైద్యం జిల్లాలో కరువైందని జిల్లా కేంద్రం ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేక అందుబాటులో ఉన్న ఎయిమ్స్ పూర్తిస్థాయి వైద్యం అందక గాంధీ ఉస్మానియా లాంటి ఆసుపత్రులకు వెళ్లి ప్రాణాలు పోగొట్టుకుంటున్న పరిస్థితి జిల్లాలో ఉందని, అదేవిధంగా వరి పంటలు ఎండిపోయి అనేక మంది రైతులు నష్టాల బారిన పడ్డారని రైతుల నష్టాన్ని అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని, ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు నిర్ణయించిన వారికి కాకుండా గ్రామ సభల ద్వారా అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, బూరుగు కృష్ణారెడ్డి, జెల్లెల పెంటయ్య, గుంటోజు శ్రీనివాసాచారి,జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మాయ కృష్ణ,సిర్పంగి స్వామి, బొడ్డుపల్లి వెంకటేశం, ఎండి పాషా, బొల్లు యాదగిరి, గంగదేవి సైదులు,మద్దెల రాజయ్య, గడ్డం వెంకటేష్, ఎంఎ ఇక్బాల్, వనం ఉపేందర్, కోట రామచంద్రారెడ్డి, రాగీరు కిష్టయ్య, బల్గురి అంజయ్య, గోశిక కరుణాకర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, దొంతగాని పెద్దలు, ధోనురి నర్సిరెడ్డి, మంగ నరసింహులు,కళ్ళెం సుదర్శన్ రెడ్డి, మండల కార్యదర్శులు దూపటి వెంకటేష్, పల్లెర్ల అంజయ్య,గాడి శ్రీనివాస్, పోతరాజు జహంగీర్, ర్యకాల శ్రీశైలం, కొల్లూరి ఆంజనేయులు, మునుకుంట్ల లెనిన్, దుబ్బాక జగన్, ప్రజాసంఘాల నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, పల్లె మధుకృష్ణ, వడ్డేబోయిన వెంకటేష్, కవిడే సురేష్, వనం రాజు, లావుడియా రాజు, గంటెపాక శివ తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన వరి ధాన్యంను వెంటనే కొనుగోలు చేయాలి

**బిజెపి స్టేట్ కౌన్సిల్ నెంబర్ ఏలే చంద్రశేఖర్**



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన బిజెపి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ఏలే చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆదివారం ఉదయం ఉరుముల మెరుపులతో భారీ వర్షం కురవడంతో తడిసిన వరి ధాన్యంను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. అన్నదాతలు కష్టపడి ఆరుకాలం పంట పండించి చివరికి ధాన్యాన్ని కల్లాలలోకి తరలించి కొనుగోలు చేసే సమయానికి పకృతి వైపల్యంతో భారీ వర్షాలు కురవడంతో ధాన్యం తడిసి పోవడంతో కష్టపడి పండించిన పంట నీటి పాలు కావడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు ప్రభుత్వం వెంటనే ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం రైతులని ఆదుకోవాలని కోరారు.

# భూ సమస్యలు ఉన్న ప్రతి రైతుకు భూ భారతి చట్టం వరం

**- కలెక్టర్ హనుమంతరావు**

భువనగిరి, మేజర్‌న్యూస్ : సామాన్యులకు చట్టాలు అనుకూలంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం మోటకొండూరు మండల కేంద్రంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూ భారతి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డితో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టం రైతులకు వరం అన్నారు. భూభారతి పై రైతులకు విస్తృత ప్రయోజనాలు కలుగుతాయని, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. భూభారతి చట్టంలో వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పిస్తూ భద్రత నిచ్చేందుకు ప్రభుత్వం అనేక అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. భూభారతి చట్టం రైతుల భూములకు భరోసా కల్పిస్తుందన్నారు. ధరణిలో పరిష్కారం కాని భూ సమస్యలు భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. ప్రతి మనిషికి ఆధార్ మాదిరిగానే ప్రతి ఒక్కరి భూమికి రానున్న రోజుల్లో ప్రభుత్వం భూధార్ కార్డులు అందిస్తుందన్నారు. భూ సమస్యల పరిష్కారానికి గ్రామ గ్రామాన రెవెన్యూ సదస్సులు పెట్టి అధికారులు భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలను సులభతరంగా పరిష్కరిస్తారని అన్నారు. ఇక పై భూ సమస్యలనేవి ఉండవని అన్నారు. ప్రభుత్వం రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా అందించడంతోపాటు భూ సమస్యల పరిష్కారానికి రెండు అప్పీల్ వ్యవస్థ ఉంటుందని ఆర్డీఓ పరిధిలో కాకపోతే కలెక్టర్ స్థాయిలో పరిష్కరించుకునేందుకు ఈ చట్టం లో అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణ రెడ్డి, సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




# ప్లాట్ డాక్యుమెంట్లు పోయినవి

బీబీనగర్ మండల కేంద్రంలోని నెల్లుట్ల శ్రీశైలం, తండ్రి కిష్టయ్య, గోకుల్‌నగర్ కాలనీ ఇంటి నెంబర్ 6-140/2 గల అను నేను 24-03-2025 బీబీనగర్ నుండి సికింద్రాబాద్ బస్సులో వెళ్తన్న క్రమంలో నా యొక్క కవర్‌ని మర్చి పోయాను. అందులో నా ప్లాట్‌కు సంబంధించిన లింక్ డాక్యుమెంట్లు 2046/1988, 1607/1999, 1425/2000తో పాటు ఇతర విలువైన డాక్యుమెంట్లు ఉన్నవి. ఇట్టి విలువైన డాక్యుమెంట్లు ఎవరికైన దొరికినచో 9949047716 ఈ నెంబర్‌ను సంప్రదించి దయచేసి తెలపగలరని మనవి.

# పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలో లింగాల గ్రామములో పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం మండల పశువైద్యాధికారి అనంతుల వెంకన్న ఆధ్వర్యంలో సోమవారం పశు వైద్య శిబిరం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వివిధ గ్రామాలలో పశువులకు గర్భస్థ వ్యాధి చికిత్స శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని కార్యక్రమంలో భాగంగా లింగాల గ్రామములో పశుగర్భస్థ వ్యాధి నివారించడానికి 20 గేదెలకు పరీక్షలు నిర్వహించడం జరిగిందని, 280 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని ఆయన తెలిపినారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సిబ్బంది ఆలీ, సైదులు, రైతు సోదరులు పాల్గొన్నారు.

# స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.

# లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ ః ఉమ్మడి బాపూజీనగర్‌లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మాజీ కౌన్సిలర్లు కొమ్మన నాగలక్ష్మీ, పాతూరి ప్రసాద్, వార్డు అధ్యక్షులు పండుగ శ్రీనుల చేతుగా యాతం లింగరాజు రూ.60వేలు, వెలగపూడి సునంద రూ.60వేలు, పూల కొండమ్మ రూ.50వేలు, పాగా శ్రీనివాస్ రూ.27వేలు, మాతంగి మంగమ్మ రూ.20వేలు, మన్నెం రాధిక రూ.60 వేల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# ఆర్టీసీ ఎండి సజ్జన్నార్‌కు వినతి పత్రం అందజేత

## - 555 బస్సులను చిట్యాల వరకు కొనసాగించాలి

## - సిపిఐ ఎం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ బస్ స్టేషన్ వద్ద బస్సులు ఆగకపోవడంతో ప్రయాణికులు పడుతున్న బాధలను వివరిస్తూ తెలంగాణ రవాణా శాఖ మేనేజింగ్ డైరెక్టర్ విసి సజ్జన్నార్ కు హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో సోమవారం రాష్ట్ర సిపిఐఎం నాయకులు బొంతల చంద్రారెడ్డి వినతి పత్రం అందజేశారు. హైదరాబాద్ నుండి చౌటుప్పలకు వచ్చే 555 సర్వీసులను చిట్యాల వరకు కొనసాగించాలని, సూర్యాపేట, మిర్యాలగూడ, నల్లగొండ డిపోలకు సంబంధించిన ఎక్స్ప్రెస్ బస్సులను వెలిమినేడు స్టేజి వద్ద ఆపాలని, వెలిమినేడు గ్రామంలో గతంలో రాత్రి బస చేసిన బస్సును పునరుద్ధరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన చేసిన విజ్ఞప్తికి సజ్జన్నార్ సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎండి జహంగీర్, అరూరు జానయ్య, పాశం నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపుల పై చర్యలు తీసుకోవాలి

## - మే 5 లోపు బెల్ట్ షాపులు మూసివేయాలని హెచ్చరిక

## పెద్దకాపర్తి గ్రామ సచివాలయం ముందు మహిళల ఆందోళన



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో మహిళలు తమ గ్రామంలో మద్యం కొనుగోలు కేంద్రాలైన బెల్ట్ షాపులను ఎత్తివేయాలని సోమవారం నిరసన తెలియజేశారు. గ్రామంలోని బెల్టు షాపులను తక్షణమే మూసివేయాలని మహిళలు నినాదాలు చేస్తూ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. బెల్ట్ షాప్‌లను నిరంతరం తెరిచి ఉండటంతో గ్రామంలోని యువత మద్యానికి బానిసలై చేసిన కష్టం మొత్తం తాగడానికి కూడా సరిపోత లేదని మహిళలు అన్నారు. గ్రామంలో మొత్తం 15 బెల్ట్ షాపుల యజమానులు మద్యం అమ్ముతుండడంతో మద్యానికి బానిసైన యువత ఇంట్లో గొడవలకు పడి ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. మే 5 వరకు గ్రామంలోని బెల్టు షాపులు మూసివేయాలని లేని పక్షంలో తామే బెల్ట్ షాపులపై చర్యలు తీసుకుంటామని మహిళలు హెచ్చరించారు. ఇకనైనా ఎక్సైజ్ శాఖ, సంబంధిత అధికారులు బెల్ట్ షాప్ లపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామంలోని మహిళలు కోరుతున్నారు.

# జానారెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి చర్చ

(మొదటిపేజీ తరువాయి)

ఈ అంశానికి సంబంధించి పార్టీ అధ్యక్షుడిగా, ప్రతిపక్ష నేతగా కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తానని ప్రకటించారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి కూడా మావోయిస్టుల సమస్యను శాంతిభద్రతల అంశంగా పరిగణించడం లేదని, ఇదొక సామాజిక అంశంగా పరిగణిస్తున్నామని తెలిపారు. మావోయిస్టులు డిమాండ్ చేస్తున్న శాంతి చర్చలు, కాల్పుల విరమణపై తెలంగాణ ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకున్నట్లైతే మిగిన రాష్ట్ర ప్రభుత్వాల పై కూడా దీని ప్రభావం పడనుంది. మిగిలిన రాష్ట్ర ప్రభుత్వాలు కూడా త్వరితగితిన స్పందిస్తే శాంతి చర్చల అంశం తెరమీదకు రానుంది. కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి పెరిగే అవకాశం ఉండటంతో శాంతి చర్చలు జరిగే అవకాశం ఉంది.

# ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి

## సిపిఎం



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో పల్లగుట్ట వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులతో మాట్లాడి పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్ మాట్లాడుతూ వారం రోజుల నుండి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎండ పెట్టి తూర్పర పట్టినాక కూడ తరుగు పేరుతొ క్వింటలకు 2కిలాలు తీసివేస్తూ రైతులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. అకాల వర్షాల వల్ల చేతికి వచ్చిన పంట నష్టపోయే అవకాశం ఉంది కావున వెంటనే కొనుగోలు చేయాలన్నారు. మిల్లుల వద్ద 2,3రోజులు లారీ లు అపి వెంటనే అన్లోడ్ చేయక పోవడంతో లారీలు రావడం లేదన్నారు, వెయిటింగ్ చార్జీలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు నెల్లికంటి నర్సింహా, దేశబోయిన నర్సింహ్మా, పంది నరేశ్, గ్రామ శాఖ నాయకులు నాతి వెంకటరమయ్య, అరూరి శంబయ్య, దేశబోయిన నర్సింహా, రమేష్, ఎరుకొండ బసవయ్య,గోలి సాయి కిరణ్, పాపిరెడ్డి, మురళి, వనగంటి మల్లేష్ పాల్గొన్నారు.

# రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

## తుమ్మల వెంకట్ రెడ్డి



వలిగొండ, మేజర్‌న్యూస్ : బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదివారం వరంగల్ ఎల్కతుర్తిలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ అధ్యక్షతన బ్రహ్మాండంగా జరిగిందన్నారు. రజతోత్సవ సభకు యాదాద్రి జిల్లా వలిగొండ మండలం నుండి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 2 వేల మంది సభకు హాజరైనట్టు వారు తెలిపారు. సభను విజయవంతం చెయ్యడం కోసం నెల రోజుల నుండి కార్యాచరణ మొదలుపెట్టి శ్రమించిన పార్టీ నాయకులకు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పిటిసిలు మాజీ ఎంపీటీసీలకు మాజీ సర్పంచులకు గ్రామశాఖ అధ్యక్షులకు నాయకులకు కార్యకర్తలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. నిన్న జరిగిన రజతోత్సవ సభలో మాజీ సీఎం కెసిఆర్ ఇచ్చిన్న సందేశంతో పార్టీ క్యాడర్‌లో ఉత్సహం నిండిందని, రాబోయే స్థానిక ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలంతా కష్టపడి తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి, మాజీ మత్స్యగిరి గుట్ట చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పల్సంరమేష్ గౌడ్. రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు పడమటి మమత, మద్దెల మంజుల,మాజీ మండల పార్టీ అధ్యక్షులు పాండరి, ఐటిపాముల సత్యనారాయణ, కళ్లెం మారయ్య, ఎడవల్లి శాంతి కుమార్, బొడిగే లింగస్వామి, బర్ల నాగార్జున,మహమ్మద్ అఫ్రోజ్, పల్సం రాజు మాజీ మత్స్యగిరి గుట్ట ధర్మకర్తపోలేపాక బిక్షపతి, మాజీ మార్కెట్ డైరెక్టర్ పోలేపాక సత్యనారాయణ, బ్యాటరీ సలీం తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులు పూర్తిచేసి జిల్లాను శశాశ్యామలం చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)



మేలు చేసే నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేసి అతి త్వరలోనే స్టేజి వన్ ద్వారా సాగు నీరు ఇస్తామన్నారు. అలాగే రాచకాలువ పనులు పూర్తి చేస్తామని, గంధమల్ల ప్రాజెక్టును తప్పనిసరిగా పూర్తి చేస్తామన్నారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నారాయణపూర్, చౌటుప్పల్‌కు కాల్వ విస్తరించి నిరందిస్తామన్నారు. పెల్లిపాకల, గాజుపేట లిఫ్ట్ ఇరిగేషన్ నుచేపట్టి పూర్తి చేస్తామని చెప్పారు. దేవాదుల నుండి తుంగతుర్తికి సాగునీరు తెస్తామని, ఎస్సారెస్పీ ప్రాజెక్టును పునరుద్ధరణ చేసి నీళ్లు పెంచుతామని తెలిపారు. ఇరిగేషన్ ప్రాజెక్టులపై రెండు నెలలకోకసారి సమీక్షిస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 66.7 లక్షల ఎకరాలలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించామని, యాసంగి ధాన్యం కలుపుకుని మొత్తం 2,80,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించి రికార్డు సృష్టించామని ,స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండించని విధంగా ధాన్యం పండించామని, అంతేకాక సన్న ధాన్యం పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ ను ఇచ్చామన్నారు. గత ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసి పాలమూరు- రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టు వంటివి పూర్తి చేయలేదని, అలాగే ఏ ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని ,రేషన్ కార్డుల పై దొడ్డు బియ్యం ఇచ్చారని, తాము సన్నధాన్యాన్ని ఉచితంగా 85 జనాభాకు ఆరు కేజీల చొప్పున ఇస్తున్నామని, ఎక్కువ శాతం జనాభా కు ఉపయోగపడే పథకం సన్నబియ్యం అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇస్తామని, రాష్ట్రంలో పండించిన బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నామని, నల్గొండ నుండి ఫిలిప్పీన్స్ కు బియ్యాన్ని ఎగుమతి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ 36 కోట్ల రూపాయలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం అదనపు బ్లాకుకు శంకుస్థాపన ,సుమారు 50 కోట్ల రూపాయలతో ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన చేయడం సంతోషమని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే కలెక్టర్ కార్యాలయం అయిందని, అయితే



ప్రస్తుతం ప్రభుత్వ పథకాలు పెరగడం, కార్యాలయాలు పెంపు వల్ల ప్రస్తుతం ఉన్న కలెక్టర్ సరిపోదని, దీనిని దృష్టిలో ఉంచుకుని ఉద్యోగులకు మంచి వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఆర్ అండ్ బి శాఖ ద్వారా 36 కోట్లు రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, 9 నెలల్లో ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. ఈ భవన నిర్మాణం పూర్తయితే ఇది వరకే బయట ఉన్న డీఈఓ, డిఎంహెచ్ కార్యాలయాలు సైతం జిల్లాబ్ కలెక్టర్ కార్యాలయానికి వస్తాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం సన్న బియ్యం పథకాన్ని ఇస్తున్నదని, ప్రతినెల మొదటి తేదీన ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని, దీనితోపాటు, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఆర్ అండ్ బి రహదారులలో భాగంగా 1600 కోట్ల రూపాయలు మంజూరు చేసామని, అవసరమైతే మళ్లీ మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ప్రణాళిక ప్రకారం జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నామని తెలిపారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఉద్యోగులు ఇంటికంటే ఎక్కువ సమయం కార్యాలయంలోనే ఉంటారని, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆదనంగా నిర్మిస్తున్న అదనపు బ్లాక్‌లో 82,000 స్క్వేర్ ఫీట్లు మంచి వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు. బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు కింద 737 ఎకరాలు భూసేకరణ చేయడం జరిగిందని, ఈ ప్రాజెక్టు వల్ల 97,000 ఆయకట్టు పెరిగిందన్నారు. జిల్లాలో ఆయకట్టు పెరిగి, ధాన్యం ఉత్పత్తి నాలుగు సార్లు పెరగడం వల్ల సన్నబియ్యాన్ని ఇవ్వగలుగుతున్నామని, అలాగే మొట్టమొదటి క్రిటికల్ కేర్ యూనిట్‌ను నల్గొండ



జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేశామని, ఉద్యోగులందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ జిల్లాను ప్రగతి పథంలో తీసుకు వెళ్లేందుకు అందరూ చేయూతనందించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం, భూ భారతి, రైతుబంధు వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరో శాసనమండలి సభ్యులు నెల్లి కంటి సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ పేదవాడికి అందేలా చూడాలని కోరారు. దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ తాము డిండి ప్రాజెక్టు వస్తుందని కలలో కూడా ఊహించలేదని, దీనివల్ల మూడు లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, నియోజకవర్గం లో చేపట్టిన తక్కిన లిఫ్ట్ ఇరిగేషన్లు కూడా త్వరితగతను పూర్తి చేయాలని, అట్లాగే దేవరకొండలో ఆర్డిఓ, తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలతో పాటు, రహదారులను మంజూరు చేసి పూర్తిచేయాలని



ఆర్ అండ్ బి శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ కలిసికట్టుగా జిల్లాను ముందుకు తీసుకెళ్దామని అన్నారు. అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని,జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు బ్లాక్ నిర్మిస్తున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు సాహసోపేత నిర్ణయం అని, అలాంటి పౌరసరఫరాల మంత్రి జిల్లాలో ఉండడం సంతోషకరమని అన్నారు. భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్‌రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్, డిసిసిబి అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, ఉదయ సముద్రం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, జవహర్, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు 5 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మండ్ల కింద ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున చెక్కులను అందజేశారు. సాంస్కృతిక సారథి కళాకారులు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రదర్శన ఇచ్చారు.

# దేశము మొత్తం చెప్పుకునేలా ఆదర్శ పాలన అందిస్తాం

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- మునుగోడులో కాంగ్రెస్ సిపిఐ ఏకమైతే వేరే పార్టీనే ఉండదు : ఎమ్మెల్యే
- అభివృద్ధిలో జోడెడ్లలాగ పనిచేస్తాం : ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం
- అభినందన సభలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకి ఘనంగా సన్మానం





మునుగోడు, మేజర్ న్యూస్ : దేశము మొత్తం చెప్పుకునేలా అభివృద్ధిలో జోడెడ్లలాగ పని చేసి ఆదర్శ పాలన అందిస్తాం అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంలు అన్నారు. ఆదివారం రాత్రి మండల కేంద్రం లోని పిఆర్ఆర్ గార్డెన్‌లో శాసనసభ్యుల కోటాలో నూతన ఎమ్మెల్సీగా ఎన్నికై ఇటీవల పదవి ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకి ఏర్పాటు చేసిన అభినందన సభకు మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు, మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డిలు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నూతన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంనీ శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక బహుమతిని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు కలిసి మునుగోడు నియోజకవర్గంలో పనిచేస్తామని తెలిపారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడా నికి కాంగ్రెస్ పార్టీతో సిపిఐ పార్టీ చేతులు కలిపింది అన్నా రు. ఎమ్మెల్యే టికెట్ల విషయంలో నా కోసం త్యాగం చేసిన సీపీఐ పార్టీకి ఇచ్చిన మాట కోసం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ పదవి ఇచ్చిందనీ గుర్తుకు చేశారు. కాంగ్రెస్, సిపిఐ పార్టీలు ఏకమైతే వేరే పార్టీనే ఉండదన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నాతోపాటు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కలిసి పనిచేస్తాం అన్నారు. అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యల పైన మాట్లాడని వ్యక్తి కేసీఆర్ సభలు పెట్టి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఉచిత కరెంటును ప్రవేశపెట్టిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. పార్టీలకతీతంగా నిజమైన లబ్ధిదారులకు, నిజమైన పేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా ఇద్దరం కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు. ఇంత కన్న ముందు సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ రెండు వాగ్దానాలు ఇచ్చింది అన్నారు. ఒకటి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి, ఇంకొకటి సిపిఐ పార్టీకి ఎమ్మెల్సీ అన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ శాసన మండలి సభ్యునిగా నాకు అవకాశం ఇచ్చింది అన్నారు. చాలా సార్లు రాజ్ గోపాల్ రెడ్డి చాలా మనోధైర్యం ఇచ్చారనీ గుర్తుకు చేశారు.అందుకు రాజగోపాల్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఇద్దరం సోదరుల్లాగ జోడెడ్ల లాగా కలిసికట్టుగా అభివృద్ధి కోసం పని చేస్తాం అన్నారు. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి వస్తే మనకు ఇంకా ధైర్యం వస్తుంది అన్నారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురజా రామచంద్రం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు దోటి నారాయణ, పబ్బు వెంకటయ్య, తాజా మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘారెడ్డి, కొంపెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెదిరే విజయేందర్ రెడ్డి, గట్టుప్పల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రావుల రమేష్, గోదల శంకర్ రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, బిసీ హక్కుల సాధన సమితి నాయకులు ఈదులకంటి కైలాస్, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, వివిధ మండలాల సిపిఐ, సీపీఎం కార్యదర్శులు, సింగిల్ విండో డైరెకర్‌లు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి



వేములపల్లి, మేజర్‌న్యూస్ ః క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. స్నేహ పూర్వకంగా క్రీడలు నిర్వహించుకోవాలని, క్రీడలలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి స్నేహాన్ని అలవర్చుకోవాలన్నారు. అంతక ముందు రావులపెంట గ్రామానికి చెందిన సీనియర్ క్రీడాకారుడు మర్రి యేసురత్నం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మౌనం పాటించారు. అనంతరం ఎస్ఐని క్రీడాకారులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి,మర్రి ఎలియాస్, మాజీ ఎంపిటిసి నంద్యాల రామ్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సైదులు, పీఈటీలు, ఫ్రెండ్స్ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను జయప్రదం చేయండి

## కొలిశెట్టి యాదగిరిరావు




నూతనకల్ (తుంగతుర్తి), మేజర్‌న్యూస్ ః ప్రపంచ కార్మిక దినోత్సవంగా జరుపుకునే మేడేను వాడవాడలా ఉత్సాహపూరితమైన వాతావరణంలో జరపాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని వివిఎన్ భవనంలో జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. నాడు పనిదినాలను తగ్గించాలని పనికి తగ్గ వేతనం ఇవ్వాలని ప్రమాద బీమా ఇతర భద్రతలను కల్పించాలని కోరుతూ కార్మికులు చేసిన సమ్మెకు ప్రతిఫలంగా పెట్టుబడిదారులు జరిపిన కాల్పుల్లో అనేక మంది కార్మికులు మృతి చెందారని వారి రక్తంలో నుంచి పుట్టిన జెండా ఎర్రజెండా కార్మికులను అండగా ఉంటూ ఉద్యమానికి చేయూతనందించే దినంగా మేడేను ప్రతి వాడలో ప్రతి గ్రామంలో కార్మిక సోదరులు జరపాలని ఆయన అన్నారు. కార్మికులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడి సాధించుకున్న చట్టాల కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఉండాలని ఆ ధైర్యాన్నిచ్చే మేడేను జెండా పండుగగా ప్రతి కార్మికుడు జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, నాగారం మండల కన్వీనర్ దేవరకొండ యాదగిరి, మండల కమిటీ సభ్యులు గడ్డం ఎల్లయ్య, జాజిగాల ముత్తయ్య, బోనాల వెంకన్న, సోమయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించరాదు

## – సిఐ చరమందరాజు

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః రాబోయే గ్రామపంచాయతీ, మున్సిపల్, జిల్లా పరిషత్ ఎన్నికల్లో రౌడిషీటర్లు ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి ప్రవర్తనతో మెలగాలని, శాంతిభద్రలకు ఎలాంటి విఘాతం కలిగించరాదని సిఐ చరమందరాజు అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ సర్కిల్ పోలీస్టేషన్ పరిధిలో గల రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ చర మందరాజు మాట్లాడుతూ ప్రజా



పోలీస్ భరోసా భాగంగా గ్రామ పోలీస్ అధికారుల ద్వారా వివిధ పోలీస్టేషన్ పరిధి లోని ఉన్న రౌడి షీటర్స్‌ను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చినారు.కార్యక్రమంలో ఎస్ఐ జి.ముత్తయ్య, పాలకవీడు ఎస్ఐ లక్ష్మీనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నం పెట్టే రైతుకు అండగా ఉంటా

### భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి చట్టం
### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
### భూభారతి అవగహన సదస్సులో పాల్గోన్న
### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



సంస్థాన్ నారాయణపురం.మేజర్ న్యూస్ః అన్నం పెట్టే ప్రతి రైతుకు అండగా ఉంటానన్ని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జెడ్.పి.హెచ్.ఎస్ (బాయ్స్) పాఠశాల ఆవరణలో నిర్వహించిన భూ భారతి పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమాకి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కేసిఆర్ రాజకీయ అవసరాల కోసం రాష్ట్రన్ని 33 ముక్కలు చేశారన్నారు. పేదలు భూ సమస్యల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగోద్దనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకోచ్చిందన్నారు. రాచకోండ ప్రాంతంలో ఎన్నో రాకల భూ సమస్యలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని భూమి రాచకోండ రెవిన్యూ పరిధిలోని సర్వే నెం 273 లో దాదాపు 7500 ఏకరాల భూమి ఉందన్నారు. రెవిన్యూ కార్యాలయాలలో డబ్బులు లేనిదే పనులు జరగవనే ఆరోపణలు వస్తున్నాయని ఇలాంటి విషయాలు తన దృష్టికి వస్తే ఇక కఠిన చర్యలు తప్పవని సున్నితంగా అధికారులను హెచ్చరించారు. శివన్నగూడెం రిజర్వాయర్ నుండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా నీరు అందించి రాచకోండ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తానన్నారు.

ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి చట్టాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠత్యకంగా తీసుకువచ్చిందని అన్నారు. తెలంగాణ ఏర్పడ్డ నుండి ఎన్నో చట్టాలు తీసుకువచ్చిన నేటికి భూ సమస్యలు తీరలేదని ధరణితో మరింత జటిలం అయ్యాయని అన్నారు. ధరణిలో కబ్జాకాలం తీసివేయడంతో గ్రామాలలో భూ సమస్యలు విపరీతంగా పెరిగాయని, సమస్యలు పరిష్కరించేందకు అధికారులకు ధరణిలో అధికారాలు లేకుండా చేశారని అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకురావడం హర్షించదగ్గ విషయం అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టం పై అవగాహన కల్పించాకే అమలు చేస్తున్నామని అన్నారు. 14 నెలల మేదో మధనం తర్వాతే భూ భారతి చట్టాన్ని 23 సెక్షన్లు 19 రూల్స్‌తో అతి చిన్న చట్టంగా భూ భారతి రూపుదిద్దుకుందన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవొ శేఖర్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, తహశిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, రైతులు పాల్గోన్నారు.

# మహా మంచిమాట

కులం అడ్డుగోడలు – మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్ధాక్షిణ్యంగా నరికి చంపుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. ”కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు. అలాంటి వివాహాలవల్ల 'సమాజవాదం' బలపడుతుంది. హిందూ–ముస్లిమ్ వివాహాలు కూడా ఆమోదయోగ్యమే. చట్టప్రకారం ఒకరినొకరు పెండ్లాడితే సమస్య ఏముంటుంది. కులాల అంతరాలు కూడా తొలగిపోతే మంచిదే. ఉన్నత కులాలు, నిమ్న కులాలుగా చెప్పుకుంటున్నవాళ్లు పెండ్లిండ్లు చేసుకుంటే మరింత మేలు” అని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన హిందూ యువతిని ముస్లిం యువకుడు హిందూ మతంలోకి మారి పెండ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె తండ్రి హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆ ఇద్దరూ కలిసి జీవించవచ్చునని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అమ్మాయి తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ కేసును విచారించేందుకు ధర్మాసనం అంగీకరించలేదు. ఈ కేసు విచారణ జరపబోమని స్పష్టం చేస్తూ ”ఆమె ప్రయోజనాలు కాపాడాలని తాము కోరుకుంటున్నామని, ఆ యువతిని బాగా చూసుకోవాలని, నమ్మకమైన భర్తగానేకాక గొప్ప ప్రేమికునిగా మసలుకోవాలని” కోర్టు అతనికి సూచించింది.

భారత రాజ్యాంగం, చట్టం ఏనాడూ కుల, మత వివక్షలను అంగీకరించలేదు. వ్యక్తులు ఏ మతం నుంచి ఏ మతంలోకైనా మారే స్వేచ్ఛను, అలాగే ఏ మతం, కులంవారినైనా వివాహమాడే అవకాశాన్ని కల్పించింది. ఇందుకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు కూడా తయారు చేసింది. అయితే చట్టం కన్నా విశ్వాసం ముఖ్యమని భావించేవాళ్లు, రాజ్యాంగం కన్నా మనుధర్మం ఉత్తమమని నమ్మేవాళ్లూ మాత్రం చట్టాలను చట్టుబండలు చేసి మానవత్వాన్ని మంటగలువుతున్నారు. మత విశ్వాసం, కులహోదా చుట్టూ అల్లబడిన మాయ (మిత్)కు లోనై, 'స్థాయి' (స్టేటస్)కు బందీలై తమ కులం కలుషితం కాకుండా, మతం మలినం కాకుండా కాపాడుకోవాలన్న 'అహం'తో ఆలోచనలు కమ్మేయగా తమవేలితో తమ కండ్లనే పొడుచుకుంటున్నారు.

మానవత్వం ఉన్న తల్లిదండ్రులు, తోబుట్టువులు ఎవరైనా తాము అల్లారుముద్దుగా కనిపెంచుకున్న తమ రక్తం పంచుకు పుట్టిన వాళ్ళు పచ్చగా పది కాలాల పాటు బతకాలనుకుంటారు. అందుకు ఎంతో శ్రమిస్తారు. అయితే వివాహం విషయంలోకి వచ్చేసరికి తమ ఆచారాలను పాటించని తమ పిల్లల ఎడల హంతకులుగా మారిపోతారు. తమ పిల్లలను వివాహమాడే వ్యక్తులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, వారి దాంపత్య జీవితం సాఫీగా, సుఖవంతంగా సాగిపోతుందన్న నమ్మకమున్నప్పటికీ కేవలం కులం, మతం కారణంగా వారి వివాహాన్ని అడ్డుకుంటారు, వారిని అంతమొందించే దుస్థితికైనా దిగజారుతారు. దిగజారుతున్నారు కూడా. మన దగ్గర ప్రణరు ఉదంతం నుంచి, కేరళకు చెందిన హరియా ఇప్పుడు ఈ యువతి వరకూ ఇలాంటి ఉదంతాలు మన దేశంలో వేలూ లక్షలు.

నిజానికిది ఒక భయంకరమైన మానసిక సమస్య. అంతకుమించి భావజాల సమస్య. అవును! వ్యక్తులను తమతమ కులాల, మతాల పరిధిలో బంధించేందుకు సృాఎష్టించిన భావజాలాలు అనివార్యంగా ఆయా కుల, మతస్తుల బుర్రకెక్కి వారిని బుద్ధిహీనులుగా మార్చుతున్నాయి.

రక్త సంబంధీకులు అన్య కుల, మతస్తులను ప్రేమించి, పెండ్లాడే సమయంలో వారి కుటుంబ సభ్యులు ఇంత కిరాతకంగా ప్రవర్తించేందుకు వారి చుట్టూ ఉన్న సాటి కులస్తులు, మతస్తులు కూడా ఒక ప్రధాన కారణం. ఇంకా భూస్వామ్య భావజాలం అధికంగా ఉన్న మన దేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామంపై తమ పట్టు నిలువుకునేందుకు కులపెద్దలు ఇలాంటి విషయాలలో ఆయా కుటుంబీకులపై నిర్ధాక్షిణ్యంగా, దారుణంగా ప్రవర్తిస్తారు. హర్యానా ఖాఫ్ పంచాయతీలంత భయంకరంగా భౌతిక దాడులకు పాల్పడనప్పటికీ, మానసికంగా, సామాజికంగా వారిని ఒంటరి చేసి, వెలివేస్తారు. కుల, మతాతీత వివాహాలు జరిగిన కుటుంబాలకు చెందిన యువతీ యువకులకు వివాహాలు కాకుండా వేధిస్తారు. సాటి సమాజం నుంచి ఎదురయ్యే ఈ దారుణ మానసిక, శారీరక, సామాజిక దాడిని తట్టుకోలేక తమ పిల్లలు చేసిన 'పాపానికి' ప్రక్షాళనగా పాము తన పిల్లలను తానే చంపుకుతిన్నట్టు ప్రవర్తిస్తారు.

ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం పలికిన హిత వచనాలు, చేసిన సూచనలు సాటి మనుషుల పుట్టుక కారణంగా వారిపై వివక్ష ప్రదర్శించే చెంపపెట్టులాంటివి. మూర్ఖపు కులతత్వం నిండిన తల్లిదండ్రులకు, రక్త సంబంధీకులకు కనువిప్పులాంటివి. సర్వోన్నత న్యాయస్థానం హితవచనాలను నిండుమనస్సుతో స్వీకరిద్దాం. మనమూ పాటిద్దాం. వివక్ష కానరాని ఉన్నత సమాజంవైపు అడుగులేద్దాం.

ఈ మూఢత్వం కేవలం వ్యక్తులకు మాత్రమే పరిమితమైనది కాదు. వాస్తవానికి కమలనాథుల భావజాలమే అశాస్త్రీయతపై ఆధారపడినది. బీజేపీ ప్రచారం చేసే భావజాలంలో శాస్త్రీయత మచ్చుకైనా కనిపించదు. ఆ అశాస్త్రీయ భావజాలాన్ని మనస్ఫూర్తిగా నమ్ముతున్నారు కాబట్టే ప్రధాని మోడీ సైతం ”మనకు ప్లాస్టిక్ సర్జరీ పురాణకాలంలోనే ఉంది. కాబట్టే గణేశుడికి ఏనుగు తలను అద్భుతంగా అతికించడం జరిగింది” అని పబ్లిక్‌గా ప్రవచించారు. ఒక ప్రజాస్వామ్య దేశపు ప్రధాని ఇంత అశాస్త్రీయతను ప్రచారం చేయడాన్ని చూసి ప్రపంచమే విస్తుపోయింది. అయినా బీజేపీ మోడీనే వెనకేసుకు వచ్చింది. ఆ బాటనే నడుస్తోంది. సాక్షాత్తూ దేశ ప్రధానే అలా మాట్లాడటం చూసి ప్రజ్ఞాసింగ్ లాంటి వారు మరింతగా రెచ్చిపోతున్నారు. పచ్చి అబద్ధాలను, మూఢనమ్మకాలను ప్రచారంలో పెడుతున్నారు.

మూఢత్వాన్ని నమ్మడం మూర్ఖత్వం. మూఢత్వాన్ని ప్రచారం చేయడం నేరం. నేరస్వభావులు మాత్రమే ఈ పని చేస్తారు. ప్రజలను మూఢత్వంలో ముంచి మత మనుగడ సాగించుకునేందుకు ఆరాటపడతారు. ఇప్పుడు కమలనాథులు ఆపనే చేస్తున్నారు. అబద్ధాలతో, అభూత కల్పనలతో, అశాస్త్రీయతతో ప్రజలను మభ్యపెట్టి, మాయచేసి, ఆశపెట్టి, భయపెట్టి తమ వెనకాల సమీకరించుకుంటున్నారు. అలా సమీకరించుకున్న జనాన్ని ఓట్లుగా మార్చుకుని రాజ్యమేలుతున్నారు. పాలకులు ఎవరైనా హేతుబద్ధ భావజాలాన్ని ప్రచారం చేయాలని రాజ్యాంగం నిర్దేశిస్తున్నా, మూఢ నమ్మకాలను ప్రచార చేయడం నేరమని చట్టం స్పష్టం చేస్తున్నా మోడీ నుంచి ప్రజ్ఞాసింగ్ వరకు కమలనాథులంతా ఎందుకిలా ప్రవర్తిస్తున్నారు. ఎందుకంటే ప్రజల దృాఎష్టిని, ఆలోచనలనూ ప్రక్కదారి పట్టించేందుకు. భారత ఆర్థిక వ్యవస్థను ప్రయివేట్, విదేశీ బహుళజాతి సంస్థల చేతుల్లో పెడుతున్న.

# యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం



దామచర్ల, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం లోని దామరచర్ల మండలంలో ఉన్న యాదాద్రి ధర్మ ప్లాంట్‌లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది యూనిట్ వన్ ట్రైలర్ రన్ నిర్వహిస్తుండగా ప్రమాదం సంభవించింది. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం లోని దామరచర్ల మండలంలో ఉన్న యాదాద్రి ధర్మల్ పవర్ ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది యూనిట్ వన్ ట్రిబుల్ రన్ నిర్వహిస్తుండగా ప్రమాదం సంభవించింది. దీంతో మంటలు చెలరేగాయి తెల్లవారుజామునా బయిలర్ మంచి ఐ లీక్ అయిన విషయాన్ని వర్కర్స్ గమనించగా పోవడంతో పక్కనే వెల్డింగు చేస్తుండగా మంటలు వ్యాపించాయి లీకైన ఆయిల్ కారణంగా మంటలు వ్యాపించి భారీగా ఎగిసిపడ్డాయి వెంటనే ఫైర్స్ సిబ్బంది మంటలు ఆర్పేశారు అంతే మే నెలలో పవర్ ప్లాంట్ ప్రారంభించడానికి అధికారులు ట్రయల్ చేస్తుండగా ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం గమనహరాం దీనివల్ల 600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయినట్లుగా సమాచారం.



దామరచర్ల (మం) యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రమాదంపై తక్షణమే స్పందించిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి. ప్లాంట్‌ను పరిశీలించి ప్రమాదం జరిగిన తీరుపై అధికారులతో ఆరా. యూనిట్ వన్‌లోని బాయిలర్ వద్ద గ్యాస్ కట్ ఒత్తిడికి గురై ఆయిల్ లీక్ కావడంతో మంటలు చెలరేగినట్లు వెల్లడించిన అధికారులు. మిగిలిన మూడు బాయిలర్లు రన్ చేయడంలో ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపిన అధికారులు. త్వరితగతన ప్రమాదానికి గురైన బాయిలర్ గ్యాస్ కట్‌ను రిపేరు చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే బాయిలర్ రిపేరు చేసి 24 గంటల్లోపు రన్నింగ్‌లోకి తీసుకువస్తామని అధికారులు వెల్లడి. జరిగింది చిన్న ప్రమాదం ఆందోళన చెందవద్దని తెలిపిన ఎమ్మెల్యే.

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీ

### పెద్ద సంఖ్యలో పాల్గొన్న పార్టీ శ్రేణులు

### ర్యాలీ సందర్భంగా పార్టీ శ్రేణులతో ప్రతిజ్ఞ చేయించిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల




నల్లగొండ, మేజర్‌న్యూస్ : ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ పట్టణ సమీపంలోని మర్రిగూడ బైపాస్ వద్దజై బాపు,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ భారీ ర్యాలీలో నల్లగొండ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీల కొరత...?

### - పలు కొనుగోలు కేంద్రాల్లో నిలిచిన ధాన్యం బస్తాలు

### - రెండు మిల్లులకు ఒకటె మిల్లు ధాన్యం దిగుమతి

### - ఒకటే మిల్లుతో ధాన్యం దిగుమతిలో లారీలు జాం

మునుగోడు, మేజర్‌న్యూస్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీల కొరత వేధిస్తోంది అని మునుగోడు మండల వ్యాప్తంగా పలువురు రైతులు,సిబ్బంది ఆరోపిస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రైవేట్ దళారులకు అమ్ముకోలేక రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తున్నారు. అయితే ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యాన్ని గోదాములకు లేదా మిల్లులకు తరలించేందుకు కావాల్సిన లారీలు అందుబాటులో లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని కొనుగోలు సిబ్బంది అవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. గత కొన్నాళ్లుగా మునుగోడు మండల కేంద్రంలో ఉన్న రెండు పారా బాయిల్డ్ మిల్లులకు ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని తరలించేది.కానీ ఈ యాసంగి సీజన్‌లో ఉన్న రెండు మిల్లులో ఒకటే మిల్లు ధాన్యం దిగుమతి చేసుకోవడంతో ఇక్కడే అసలు సమస్య వచ్చిందని, లారీలకు కొరత ఏర్పడిందని పలువురు వాపోతున్నారు. రెండవ మిల్లు ధాన్యం కొనుగోలు చేసుకోకపోవడంతోనే లారీలన్నీ ఉన్న ఒక్క మిల్లు దగ్గర జాం అయి సమస్య వచ్చిందని పలువురు రైతులు, సిబ్బంది నుంచి విమర్శలు వస్తున్నాయి.లారీల కొరతతో రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందనీ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను వేను వెంటనే ఏగుమతి చేయకపోవడంతో వర్షాల వల్ల ధాన్యం నష్టం వాటిల్లే ప్రమాదం పొంచివుందని పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలనీ సిబ్బంది రైతులు కోరుతున్నారు. అదనపు లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని వేగంగా తరలించే విధంగా చర్యలు చేపట్టాలనీ వేడుకుంటున్నారు.



### కోమటి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో

# అమరవీరుల స్మారక భవనం పున ప్రారంభం

### కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్గొండ జిల్లా బ్యూరో



జిల్లా పోలీస్ కార్యాలయంలో అమరవీరుల స్మారక భవనాన్ని కోమటి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో పుననిర్మాణం చేసి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం. జిల్లా పోలీస్ కార్యాలయంలో కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో అమరవీరుల స్మారక భవన పున నిర్మాణం ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యతిదిగా మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి యం.యల్.సి శంకర్‌నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్‌తో, కలిసి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో అమరవీరుల స్మారక భవనాన్నీ నూతన హంగులతో తీర్చి దిద్దినందుకు జిల్లా పోలీస్ శాఖ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోమటి రెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ సీఈవో గోనారెడ్డి, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు,మాజీ మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, సిఐలు రాఘవ రావు, రాజశేఖర్ రెడ్డి, ఆదిరెడ్డి, రాజశేఖర్, కొండల్ రెడ్డి, ఆర్.ఐ సంతోష్, ఎస్.ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. పోలీసు గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 28 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు.

# మృతుని కుటుంబానికి చేయూత




భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లికి చెందిన కొండ ప్రభాకర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. దాంతో సోమవారం మృతుని కుటుంబానికి ఎస్ఎస్ వాట్సాప్ గ్రూప్‌తో పాటు గ్రామానికి చెందిన మిత్రులు కలిసి సేకరించిన రూ. 3 లక్షల పదివేలు మృతుని కుమార్తె, కుమారుడు పేరిట స్థానిక పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసిన పత్రాలను మృతుని కుటుంబ సభ్యులకు అందజేసి వారికి చేయూతనిచ్చారు.ఈ కార్యక్రమంలో అలీ షరీఫ్, రావుల శ్రీను, కుంటోళ్ల మహేష్ కుమార్ గౌడ్, రేగొండ రమేష్, ఏనుగు బాల్ రెడ్డి, చెరుకు గణేష్,ఏనుగు జగన్ రెడ్డి, సుంకరి రమేష్, రావుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 30 నుండి అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# సమ్మర్ క్యాంప్ నిర్వహణ



నూతనకల్, మేజర్‌న్యూస్ : అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్.కే.ఆర్. కన్‌స్ట్రక్షన్స్, సుధాకర్ పీవీసీ ప్రొడక్ట్స్ సూర్యాపేట వారి సౌజన్యంతో ఈ నెల 30 నుండి మే 30 వరకు 4వ తరగతి నుండి ఇంటర్ విద్యార్థుల వరకు జిల్లా కేంద్రంలోని ఏవీఎం హైస్కూల్‌లో ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు అక్షర ఫౌండేషన్ అధ్యక్షులు ఉప్పు నాగయ్య తెలిపారు. సోమవారం అక్షర ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ శిబిరంలో మ్యాథ్స్ ఓరియంటేషన్, స్పోకెన్ ఇంగ్లిష్, డ్రాయింగ్, హ్యాండ్ రైటింగ్, కరాటే, కంప్యూటర్, ధ్యానం, యోగ, డ్యాన్స్, వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.పూర్తి వివరాలకు అక్షర సమ్మర్ క్యాంప్ ఇంచార్జ్ పాల్వాయి వెంకట్‌ను (7036259922) ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ ఫౌండర్ రాంకుమార్ రెడ్డి, కార్యదర్శి రుద్రంగి కాళిదాసు, సమ్మర్ క్యాంప్ కన్వీనర్స్ బత్తుల ఉపేందర్, సుభాష్ చంద్రబోస్, క్యాంప్ ఇంచార్జ్ పాల్వాయి వెంకన్న, షేక్ నజీర్ బాషా, నరాల తిరుమలరెడ్డి, కందాల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.